తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి   వికారాబాద్

మంగళవారం | పేజీలు : 08

14 ఏప్రిల్ 2026






# ప్రాణం విలువైంది కాపాడడం అందరి బాధ్యత

## ప్రజల్లో మార్పు వస్తేనే ప్రమాదాలు నివారణ వచ్చు

### తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 (జనం సాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వికారాబాద్ జిల్లాలో ఘనంగా ప్రారంభమైన "అరైవ్ అలైవ్" కార్యక్రమం: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, నేతృత్వంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న ఈ అవగాహన వారోత్సవాల మొదటి రోజున, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ప్రాణం విలువైందని, రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నిబంధనలు అమలు చేయడం వల్ల మాత్రమే కాకుండా, ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే ప్రమాదాలను అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు కేవలం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ వాడటం వంటి చిన్నపాటి నిర్లక్ష్యాలే పచ్చని కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే "అరైవ్ అలైవ్" ప్రధాన ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఇతర శాఖలు సమన్వయంతో పని చేస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన 8 నుండి 9 మంది సభ్యులతో 'గ్రామ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలను' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, డాక్టర్లు, అంగన్‌వాడీ ఆశా వర్కర్లు, యువజన సంఘాలతో పాటు కనీసం ముగ్గురు మహిళా సభ్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, వీరంతా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ప్రతి ఎస్ హెచ్ ఓ ఎంపీడీవో తమ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, తెరిచి ఉన్న బావులను మూసివేయడం, రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించడం వంటి పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టాలని ఆదేశించారు. ట్రాక్టర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా చీకటి ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం రోడ్ల సమతలీకరణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రచారం కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, సమాచారాన్ని వేగంగా చేరవేస్తామని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు, నిబంధనల పాటింపునకు సంబంధించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమ శంకర్ ప్రసాద్ ,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,వికారాబాద్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర పోలీస్ అధికారులు, వివిధ శాఖల సమన్వయకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

### గమ్యస్థానానికి సురక్షితంగా చేరడమే

# వాహనదారుడు లక్ష్యం కావాలి

సైబరాబాద్ సిపి ఎం. రమేష్



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** ప్రతి వాహనదారుడు తాను అనుకున్న కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే అంతిమ లక్ష్యంగా ముందు కు సాగాలని సైబరాబాద్ పోలీస్ బాస్ డాక్టర్ ఎమ్. రమేష్ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రతి వాహనదారుడు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవా లనే ఉన్నత లక్ష్యంతో సైబరాబాద్ పోలీసులు నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని గచ్చిబౌలిలో సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సైబరాబాద్ సిపి ద్విచక్ర వాహనదారులు, పాదచారులు మరియు ఇతర వాహనదారులతో నేరుగా ముచ్చటించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రక్తసిక్తమైన రోడ్లను చూడటం పోలీసులకు ఏమాత్రం ఇష్టం ఉండదని, ప్రతి పౌరుడు క్షేమంగా తమ ఇంటికి చేరుకోవడమే తమ ప్రథమ, అంతిమ లక్ష్యం కావాలన్నారు. అంబులెన్సులు అవసరం లేని రోడ్ల వ్యవస్థను నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఆయన అభిప్రాయపడ్డారు. ద్విచక్ర వాహనదారుల భద్రత గురించి సిపి రమేష్ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, హెల్మెట్ ధరించడం కేవలం ఒక నిబంధన మాత్రమే కాదని, అది ప్రాణ రక్షణ కవచమని గుర్తుచేశారు. కేవలం హెల్మెట్ పెట్టుకుంటే సరిపోదని, దాని స్ట్రాప్ (బెల్ట్)ను తప్పనిసరిగా ఉపయోగించాలని, లేనిపక్షంలో అది ప్రమాద సమయంలో ఎగిరిపోయి జరిగే నష్టాన్ని అడ్డుకోలేదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా, వెనుక కూర్చునే వారు మరియు 4 సంవత్సరాల పైబడిన పిల్లలు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అదేవిధంగా కార్లలో ప్రయాణించే వారందరూ, డ్రైవర్‌తో సహా సీటు బెల్టు ధరించడంవల్ల ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో 'డిఫెన్సివ్ డ్రైవింగ్' (రక్షణాత్మక డ్రైవింగ్) కీలక పాత్ర పోషిస్తుందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన డ్రైవర్లు కూడా పొరపాట్లు చేసే అవకాశం ఉన్నందున, పరిసరాలను నిరంతరం గమనిస్తూ, ప్రమాదాలను ముందుగానే ఊహించి వాహనాన్ని నియంత్రించడమే డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానం అని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించేటప్పుడు రిఫ్లెక్టివ్ దుస్తులు ధరించాలని, చిన్న రోడ్ల నుండి ప్రధాన రహదారుల్లోకి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఇరువైపులా గమనించాలని సూచించారు. రోడ్డుపై వెళ్లే చిన్నపిల్లలు, వృద్ధులు మరియు పాదచారులపట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అతివేగం మరియు మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం డిసిపి రంజన్ రతన్ కుమార్, అదనపు డిసిపి హనుమంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సురేష్, రాయదుర్గం ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ హనిమిరెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

# కమ్మెటలో డంపింగ్ యార్డు ప్రతిపాదనపై గ్రామస్తుల పిర్యాదు

- **జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న కమ్మెట గ్రామస్తులు**
- **200 మందితో కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్**



చేవెళ్ల, ఏప్రిల్ 13 (జనంసాక్షి) : మండల పరిధిలోని కమ్మెట గ్రామంలో చేవెళ్ల మున్సిపాలిటీ 18 వార్డులకు సంబంధించిన చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా గ్రామస్తులు భారీగా ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ ముంద్రిక పద్మమ్మ ఆధ్వర్యంలో సుమారు 200 మంది గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్యలను వేర్వేరుగా కలిసి వినతి పత్రాలు సమర్పించారు. గ్రామ రెవెన్యూలో 3 ఎకరాల్లో మున్సిపల్ 18 వార్డుల చెత్తను డంపింగ్ చేయడానికి యార్డు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఇప్పటికే ప్రభుత్వం నుంచి కూడా అనుమతి లభించిందని తెలిసి గ్రామస్తుల్లో మరింత ఆందోళన నెలకొంది. ఈ నిర్ణయం అమలులోకి వస్తే తమ గ్రామంపై తీవ్రమైన ప్రభావం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత స్థలానికి ఆనుకుని తెలంగాణ క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం ఉన్నాయని గ్రామస్తులు గుర్తుచేశారు. ఈ ప్రాంతం గ్రామ ప్రజలు, యువత, పిల్లలు తరచూ వినియోగించే ప్రదేశమని, ఇక్కడ చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే పరిసరాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామానికి సంబంధించిన చెత్త నిర్వహణ కోసం గ్రామానికి దూరంగా ఒక ప్రైవేట్ స్థలంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసుకున్నామని, కొత్తగా మున్సిపల్ 18 వార్డుల చెత్తను ఇక్కడికి తరలించడం అనవసరమని గ్రామస్తులు స్పష్టం చేశారు. ఈ నిర్ణయం అమలు అయితే దుర్వాసన, కాలుష్యం, వ్యాధుల వ్యాప్తి వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు ఆడుకునే ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం పక్కన భారీ స్థాయిలో చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టడమే అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయాన్ని పునరాలోచించి వెనక్కి తీసుకోవాలని వారు అధికారులను కోరారు. సమస్యపై స్పందించిన అధికారులు వినతి పత్రాలను స్వీకరించి, విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. గ్రామస్తులు తమ డిమాండ్‌ను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలే ఆయుధం

## జిల్లా అగ్నిమాపక అధికారి ఏ.శ్రీదాస్ • ఓయూలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**సికింద్రాబాద్(జనంసాక్షి):** ముందస్తు జాగ్రత్తలే అగ్ని ప్రమాద నివారణకు ఆయుధాలని హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి ఏ.శ్రీదాస్ పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న కొద్దీ అగ్ని ప్రమాదాల తీవ్రత పెరుగుతుందని, చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తోందని ఆయన అన్నారు. సోమవారం ఓయూ పరిపాలన భవనం వద్ద అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్, పాంప్లెట్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఓయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కమార్ మొలుగారం హాజరై శ్రీదాస్ తో కలిసి పోస్టర్, పాంప్లెట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీదాస్ మాట్లాడుతూ... విద్యుత్ వైర్ల పాడుబడి ఉండటం, ఓవర్‌లోడ్ ప్లగ్ ల వినియోగం, గ్యాస్ సిలిండర్ల నిర్లక్ష్య వినియోగం ప్రధాన కారణాలుగా గుర్తిస్తున్నామన్నారు. విద్యుత్ పరికరాలను సమయానుకూలంగా తనిఖీ చేయడం,నాణ్యమైన వైర్లు ఉపయోగించడం అత్యవసరమనిచెప్పారు. గ్యాస్ లీకేజీ అనుమానం వచ్చిన వెంటనే మంటలు వెలిగించకుండా, గాలి ప్రసరణ కల్పించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పరిశ్రమలు, వాణిజ్య సముదాయాల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, వాటి వినియోగంపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు, అపార్ట్‌మెంట్‌లలో కూడా అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే అగ్ని ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కొనగలమని ఆయన సూచించారు.ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్ని ప్రమాదా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుకోని పరిస్థితుల వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే వాటి నుంచి ఆస్థి, ప్రాణ నష్టం జరుగుకుండా చేపట్టాల్సిన చర్యలను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మౌలాలి అగ్నిమాపక కేంద్రాధికారి రామకృష్ణరెడ్డి, సికింద్రాబాద్ అగ్నిమాపక కేంద్రాధికారి శంకర్ ,అగ్నిమాపక కేంద్రం మౌలాలి లీడింగ్ ఫైర్ ఫైటర్స్ గోవిందు, సాయికిరణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## బంట్వారం మండలం - తుర్మామిడి గ్రామంలో మైనారిటీ నిరుపేద పెళ్లి ఖర్చుకు ఆర్థిక సహాయం

**బంట్వారం, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** బంట్వారం మండలం తుర్మామిడి గ్రామంలో ఒక మైనారిటీ నిరుపేద కుటుంబం పెళ్లి ఖర్చులతో సతమతమవుతూ, ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే యువ చైతన్యం ట్రస్ట్ చైర్మన్, అడ్వకేట్ శ్రీ చైతన్య కిరణ్ గారు తక్షణమే స్పందించారు. పెళ్లి ఖర్చులతో సతమతమవుతున్న ఆ కుటుంబాన్ని స్వయంగా కలిసి, పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.21,000/- ఆర్థిక సాయం అందించారు. ఈ చర్య ద్వారా ప్రజల మధ్య ఉండి, అవసరమైన సమయంలో ముందుకు వచ్చి చేతనైన సహాయం (చేయూత) చేసే నాయకత్వమే నిజమైన నాయకత్వమని స్పష్టంగా చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మతం లేదా కులం పేరుతో ప్రజలను విడదీయడం సమాజానికి హానికరమని, హిందూ--ముస్లిం ఐక్యతే సమాజ బలమని పేర్కొన్నారు. పేదల పక్షాన నిలబడటం కేవలం బాధ్యత మాత్రమే కాదు, అది నిజమైన సామాజిక ధర్మమని స్పష్టం చేశారు. అదేవిధంగా యువత సమాజ మార్పులో కీలక పాత్ర పోషించాలని, ప్రతి రంగంలో యువత ముందుండి నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత శక్తి సానుకూల దిశగా ప్రయాణిస్తే సమాజంలో పెద్ద మార్పులు సాధ్యమవుతాయని, ఇదే యువ చైతన్యం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామపెద్దలు మరియు మైనారిటీ సోదరులు, ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదిస్తున్న యువ చైతన్యం ట్రస్ట్ చైర్మన్ అడ్వకేట్ శ్రీ చైతన్య కిరణ్ గారిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కదీర్, బాబు, తౌఫిక్, మున్నా భాయ్, గున్ను, మల్లేశం, రమేష్ సహిన్ నరసింహులు పాల్గొన్నారు

## పుప్పాలగూడ పైప్లైన్ రోడ్ మార్కెట్‌కు గ్రీన్ సిగ్నల్



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 13(జనంసాక్షి) :** పుప్పాలగూడ పైప్లైన్ రోడ్ మార్కెట్ అంశంపై మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి ల మధ్య కీలక సమావేశం జరిగింది. ఇటీవల మార్కెట్ తొలగింపుతో జీవనోపాధి కోల్పోయిన స్థానిక వ్యాపారుల సమస్యలను కస్తూరి నరేందర్ స్పష్టంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి, కొన్ని నిబంధనలతో మార్కెట్‌ను మళ్లీ అనుమతించేందుకు అంగీకరించారు. ప్రతి 10,15 దుకాణాలకు ఇన్‌చార్జ్ నియామకం, వ్యర్థాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలు, అలాగే వ్యాపారుల వివరాలను పోలీసులకు సమర్పించడం వంటి షరతులు విధించారు. ఈ నిర్ణయం స్థానిక వ్యాపారులకు ఊరటనివ్వనుండగా, ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయంతో సమస్యలు పరిష్కారమవుతాయని మరోసారి స్పష్టమైంది.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహం శుభ్రత



**రాజేంద్రనగర్, ఏప్రిల్13 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా భాజపా రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని శుభ్రపరిచి పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఇన్చార్జ్ వైస్ శ్రీధర్, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకుడు కోరెని సదానంద, మాజీ అధ్యక్షుడు బాబురావు, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి వనిత రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ముషీరాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి):** ఎంబీఏ చదువు పూర్తి చేసుకుని 20 సంవత్సరాల అయిన సందర్భంగా పడాల రామ్ రెడ్డి కాలేజ్ ఎంబీఏ ( 2004-06 బ్యాచ్ ) పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. దశాబ్దాల క్రితం విడిపోయిన స్నేహితులు, తోటి విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. మళ్లీ అదే కళాశాలలో ఒక చోట కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ పడాల శ్రీనివాస్ రెడ్డి, హెచ్ ఓ డి శేఖర్, అధ్యాపకులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పూర్వ విద్యార్థులు శ్రీరాములు, పవన్ ఉప్పలూరి, అనురాధ కాట్రెడ్డి, సురేష్ మద్దెల నేతృత్వంలో ఘనంగా జరిగింది.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను అందజేసిన పోలీసులు



**శామీర్ పేట, ఏప్రిల్ 13(జనం సాక్షి ) :** దొంగలించబడ్డ, పోగొట్టుకున్న సెల్ఫోన్లను ఆ బాధితులకు పోలీసులు సోమవారం అందజేశారు.దొంగలించబడిన, పోగొట్టుకున్న సెల్ఫోన్లను సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో కనిపెట్టి వాటిని సేకరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసిన సెల్ఫోన్లను జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి, ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ లు అందజేశారు. ఈ సందర్భంగా అట్టి ఫోన్ యజమానులు పోలీసువారికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ సోమిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీపీఐకి విరాళాలు అందించండి

### ఆందోజు రవీంద్ర చారి

**అబ్దుల్లాపూర్ మెట్టు, ఏప్రిల్ 13 (జనం సాక్షి ):** ప్రజా పోరాటాలతో వందేళ్లు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)కి ప్రజలు విరాళాలు అందించి ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు.ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా సోమవారం అబ్దుల్లాపూర్మెట్ మండలం, కుత్బుల్లాపూర్ శాఖ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ, భారతదేశంలో పీడిత ప్రజల తరపున నిరంతరం పోరాటాలు సాగిస్తూ వందేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు.ప్రజల హక్కుల కోసం పోరాటాలు చేసే పార్టీని ప్రజలే తమ వంతు సహకారం అందించి బలపరచాలని, ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని వారు కోరారు. అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఈ విరాళాల సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు.రాబోయే కాలంలో కార్మికులు, కర్షకులు, పీడిత వర్గాల హక్కుల కోసం సీపీఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, ఎర్రజెండా రాజ్యం స్థాపన లక్ష్యంగా కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, శాఖ కార్యదర్శి పొన్నాల యాదగిరి, లావణ్య, ఇసాక్, శ్రీకాంత్, బిక్షం నాయక్, వినోద్ నాయక్, శ్రీను, రమేష్, రమాదేవి, శిల్ప, సంతోష్, శంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పసుమాముల మత్స్య సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పసుమాముల మత్స్య సహకార సంఘం భవనం లో రంగారెడ్డి జిల్లా కోపరేటివ్ సహాయ రిజిస్టార్, ఎన్నికల అధికారి ఎన్ రజిత పర్యవేక్షణలో, సొసైటీ సభ్యుల అంగీకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ కి నియామక పత్రాన్ని రజిత అందజేశారు. పసుమాముల మత్స్య సహకార సంఘం నూతన కమిటీ అధ్యక్షులు జోర్క నరహరి, ప్రధాన కార్యదర్శి తలారి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు జోర్క రమేష్, కార్యవర్గ సభ్యులు జోర్క వెంకటరమణ, జోర్క సాయిరాం, తలారి నిఖిల్, తలారి రాములు, పిట్టల యాదగిరి, సన్నీలా మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన సొసైటీ సభ్యులందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. మా సొసైటీ పరిధిలోని రాయని చెరువులో గత 15 సంవత్సరాల నుండి కలుషితమైన మురుగు నీరు చెరువులో కలవడం వలన చేపలు చనిపోతున్నాయి, మత్స్యకార కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులోకి మురుగు నీరు రాకుండా ట్రంకు లైను ఏర్పాటు చేయాలని, వర్షపు నీరు చెరువులోకి వచ్చే విధంగా ఏర్పాటు చేసి మత్స్యకారులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు దుస్స వెంకటేష్ ముదిరాజ్, సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






## రక్తదానం శిబిరం

**మహేశ్వరం,ఏప్రిల్13(జనంసాక్షి):** అన్నిదానాల కంటే రక్తదానం చేయడం చాలా గొప్పదని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు.సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగ ఆలయ ప్రాంగణంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా రెవెల్ల గిరి సాయి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి సహాయం అందించే ఉద్దేశ్యంతో రక్తదానం చేపట్టమన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఉప సర్పంచ్ జోరల రమేష్,కర్రోల్ల చంద్రయ్య ముదిరాజు,రెవెల్ల చంద్రమౌళి,ఆనందం,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట్ డివిజన్‌లోని సమస్యలు ఎంపీ ఈటెల దృష్టికి తెచ్చిన హైమారెడ్డి

**శామీర్‌పేట్, ఏప్రిల్ 13(జనం సాక్షి ) :** ప్రధాన కేంద్రం శామీర్ పేట్ లో సమస్యలు పరిష్కరించాలని మహిళ శక్తి మై వాయిస్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు హైమారెడ్డి ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి శామీర్ పేట్ ప్రధాన రోడ్డును తవ్వి వదిలి వేయడంతో పిల్లలు, వృద్దులు, దివ్యంగులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం చెత్త సేకరణను పట్టించుకోక పోవడం, తీవ్ర మంచినీటి సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్ర శేఖర్, బిక్షపతి, మచ్చేందర్,అండాలు, యశోద, తదితరులు పాల్గొన్నారు.



## భద్రత కోసం ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం

### "అరైవ్ అలైవ్" అవగాహనలో డీసీపీలు ఏసిపి, ఇన్‌స్పెక్టర్లు

**శంషాబాద్,ఏప్రిల్13(జనంసాక్షి) :** భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను మనందరం పాటిద్దాం అని ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు అధికారులు ముందడుగు వేసారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం కింద సోమవారం శంషాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో రోడ్ సేఫ్టీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ట్రాఫిక్1 అవినాష్ కుమార్, డీసీపీ శంషాబాద్ రాజేష్‌లు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేశారు. అలాగే రహదారి ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని పేర్కొన్నారు. గ్రామ సభలో రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి, సభ్యులు రహదారి భద్రతపై ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సుమారు 300 మంది స్థానికులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ ట్రాఫిక్ నాగభూషణం, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవులు, ప్రమోద్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోరు వేయించిన స్థానిక భాజపా నేత



**చేవెళ్ల, ఏప్రిల్ 13 (జనంసాక్షి)** వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న భక్తులు, స్థానిక ప్రజలకు ఊరటనిచ్చేలా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ 6వ వార్డులో స్థానిక నాయకుడు శేరి విజయలక్ష్మీబాల్ రెడ్డి సొంత నిధులతో పోచమ్మ గుడి వద్ద సోమవారం కొత్త బోరు ఏర్పాటు చేశారు. గుడికి వచ్చే భక్తులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న విషయం గుర్తించి తక్షణమే స్పందించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తన తండ్రి శేరి శ్రీశైలం రెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు శేరి పెంటా రెడ్డి, ఎం.ఉమా శంకర్ రెడ్డి, కె.మల్లారెడ్డి, దశరథ్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, జనార్దన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్, అసిస్టెంట్ మాన్, పీస్‌రేట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ రావు



**ముషీరాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి):** విద్యుత్ ఆర్టిసన్, అసిస్టెంట్ మాన్, పీస్‌రేట్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు అజామాబాద్ విద్యుత్ కార్యాలయం వద్ద తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆర్టిసన్ కార్మికులకు విద్యా అర్హతలను పరిగణనలోకి తీసుకుని కన్వర్షన్ చేపట్టాలని, పార్ట్‌టైమ్ కార్మికులకు సర్వీసుకు సంబంధించిన నిబంధనలు వర్తించేలా స్పష్టమైన రూల్స్ అమలు చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న హక్కులను ప్రభుత్వం గుర్తించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సైదులు గౌడ్, శ్రీరాములు, మధు, రమేష్, లక్ష్మి, ప్రసాద్, బసవరాజు, వెంకటరమణ పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులపై ప్రత్యేక దృష్టి : సిఎంసి కమిషనర్ సృజన

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అందే ఫిర్యాదులపై తమ ప్రత్యేక దృష్టిని సారించడం జరుగుతుందని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన వివరించారు. ఈ మేరకు సోమవారం సిఎంసి ప్రధాన కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రత్యక్షంగా పాల్గొని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రతి సోమవారం ఎంతో నమ్మకంతో తమ విలువైన సమయాన్ని వెచ్చిస్తూ ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి పలు సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు సమర్పిస్తుంటారని, అలాంటి వాటిని సంబంధిత అధికారులు ప్రత్యేక కోణంలో దృష్టిని కేంద్రీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజావాణి ఫిర్యాదులపై తన పర్యవేక్షణ కూడా అంతే స్థాయిలో ఉంటుందని ఆమె తెలియజేశారు. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆయా ప్రాంతాల నుండి వివిధ అవసరాల నిమిత్తం ఫిర్యాదు చేయడానికి వచ్చిన అర్జీదారులతో ఆమె మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఫిర్యాదులలో ప్రధానంగా 54 వినతి పత్రాల స్వీకరించడం జరిగిందని, అందులో ప్రధానంగా పట్టణ ప్రణాళికా విభాగంనుండి 38, వివిధ ఆక్రమణల గురించి 05, రెవెన్యూ విభాగానికి సంబంధించి 03, శానిటేషన్ కోసం 04, క్రీడలకు సంబంధించి 02 విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పై 01, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగం గురించి మరో ఫిర్యాదు అందినట్లు సిఎంసి కమిషనర్ సృజన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు, ఉన్నతాధికారులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**మియాపూర్ సర్కిల్ పరిధిలో...**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సర్కిల్ పరిధి వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్జీదారుల నుండి పలు వినతులను స్వీకరించగా పట్టణ ప్రణాళిక విభాగం నుండి 02, రెవెన్యూ విభాగం నుండి 0, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం నుండి 0, ఇంజనీరింగ్ విభాగం నుండి 04, యుబిడి విభాగం నుండి 01 కలిపి మొత్తం 07 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొంశేట్‌పల్లి గ్రామంలో సిసి రోడ్ పనులు

**మర్పల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి)** అధికార కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని కొంశేట్ పల్లి గ్రామ సర్పంచ్ రఫీయోద్దీన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొంశేట్ పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను వేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక పేదల సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించిందని, మహిళలకు రాష్ట్ర మంత్రులు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి

### వినాయకనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పిట్టల నాగరాజు



**మల్కాజిగిరి ఏప్రిల్ 13(జనంసాక్షి) :** ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డివిజన్‌లోని డ్రైనేజీ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని వినాయకనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్టల నాగరాజు కాంట్రాక్టర్‌ను కోరారు. సోమవారం వినాయకనగర్‌లోని పూజా జ్యువెలర్స్ పక్క సందులో కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైనేజీ లెవెల్స్ సరి చూసి,ఎక్కడా నీరు నిల్వకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. చిన్న సందులో పనులు జరుగుతున్నందున పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్,గుండా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## బధిరుల క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా తెలంగాణ రాష్ట్ర మహిళా క్రికెట్ జట్టు




**ముషీరాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర బధిర క్రికెట్ సంఘం (టిఎస్ క్యాడ్) ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 నుండి 9 వరకు మొదటి మధిర మహిళల జాతీయ క్రీడ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలో తెలంగాణ, విదర్భ, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల జట్ల పాల్గొన్నారు. మొదటి విజేతగా తెలంగాణ రాష్ట్ర మహిళల జట్టు, రెండవ విజేతగా విదర్భ జట్టు నిలిచింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు టీఎస్ క్యాడ్ అధ్యక్షులు టి చిరంజీవి, టి రేవతి, ప్రధాన కార్యదర్శి వి వి ఎస్ ఎల్ కె ఎం ప్రసాద్, హారతి ప్రసాద్ లు మొదటి బహుమతిగా 1,52,000/- రెండవ బహుమతిగా 75,200/- అందజేశారు. రన్నరప్ గా నిలిచిన టీమ్ లకు ట్రోఫీలు బంగారు, వెండి పథకాలు అందజేశారు. మ్యాచ్లోని మహిళలందరికీ సిరీస్ బెస్ట్ ప్లేయర్లకు, సిరీస్ బెస్ట్ బ్యాటర్లకు, బెస్ట్ బౌలర్లకు నగదు బహుమతులు అందజేశారు.

# జనాభా లెక్కల సేకరణ విధుల్లో సీనియారిటీని పరిగణలోకి తీసుకోవాలి

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర మీడియా కన్వీనర్ సత్తారి రాజిరెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13(జనం సాక్షి ) :** వచ్చేనెల 11వ తేదీ నుండి నిర్వహించే జనాభా లెక్కల సేకరణ విధులలో సీనియర్ ఉపాధ్యాయులను సూపర్వైజర్లుగా ప్రాధాన్యత క్రమంలో తీసుకోవాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మీడియా కన్వీనర్ సత్తారి రాజిరెడ్డి అన్నారు.అదేవిధంగా విధులను కేటాయించే సమయంలో స్థానిక మండలంలో పనిచేసే ఉపాధ్యాయులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని శిక్షణ తరగతులను ఏప్రిల్ 24 తర్వాతనే నిర్వహించాలని కోరడం జరిగింది.ఫోన్ల కంటే ట్యాబ్లను ప్రభుత్వమే సమకూరుస్తే సేకరణ చాలా సులువు అవుతుందని ఒక ఎన్యూమరేటర్ కు 150 కుటుంబాల కంటే ఎక్కువ ఉండకుండా చూడాలని మంచాల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ



కార్యక్రమం లో మంచాల మండల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల శివకుమార్, ధాత్త్రేయ పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### వైస్ చైర్ పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ యోగేష్

**శంకర్ పల్లి ఏప్రిల్ 13(జనం సాక్షి) :** రెండో విడత 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో ఎన్ సి డి వైద్య ఆరోగ్య శిబిరంను వైస్ చైర్పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి కౌన్సిలర్స్ తో కలిసి ప్రారంభించారు.105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి మాట్లాడుతూ...ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఆనంద్ రావు ఎర్ర, రాజండ్ల వసంత మహేందర్ రెడ్డి, వాకిటోళ్ళ గణేష్, మరియు కమిషనర్ యోగేష్,డాక్టర్స్,రేవతి రెడ్డి, ప్రశాంతి,వైద్య ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణిలో మౌలిక సదుపాయాలు, పెన్షన్ల కోసం వినతిపత్రాలు

**అల్వాల్, ఏప్రిల్ 13(జనంసాక్షి):** అల్వాల్ మున్సిపల్ ప్రజావాణి కార్యక్రమంలో శివనగర్, ఇందిరానగర్ కాలనీలకు చెందిన ప్రతినిధులు తమ సమస్యల పరిష్కారానికి అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. శివనగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాల పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు. ఇందిరానగర్ కాలనీలో రాజీవ్ వీకర్ సెక్షన్ బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ మోసిన్ ఆధ్వర్యంలో అర్హులైన మహిళలు, వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని మరో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 194వ డివిజన్ అధ్యక్షుడు మల్లెల శివ, కేబుల్ శేఖర్, నిమ్మ అశోక్ రెడ్డి, కృష్ణ గౌడ్, సందీప్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకట్రావు, జోసెఫ్, ఎంకే నరేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## మచ్చబొల్లారం గంగా అవెన్యూలో 24 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**అల్వాల్,ఏప్రిల్ 13(జనంసాక్షి):** డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మచ్చబొల్లారం గంగా అవెన్యూ నివాసులకు ఉపశమనం కలిగించే దిశగా 24 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 2300 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణాన్ని సోమవారం మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ వ్యవస్థకు సరైన అవుట్‌లెట్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. 40 అడుగుల రహదారి అభివృద్ధి, పార్కు స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణం, అలాగే మౌలిక వసతుల కల్పన చేయాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై రాజ్ జితేంద్రనాథ్ కాలనీవాసులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు జోసఫ్ రెడ్డి (అధ్యక్షుడు), రెహమాన్ (ఉపాధ్యక్షుడు), లక్ష్మారెడ్డి, విష్ణు, అంజి, మహేష్ రెడ్డి, సుందరం, ప్రతీప్ రెడ్డి, కల్పన, లక్ష్మీ ప్రసన్న, సరళ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సమీప కాలనీల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. అలాగే నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, జోగిరాజు, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, దీట్ల స్వామి, కొండల్ రెడ్డి, దేవేందర్, కేబుల్ శేఖర్, సంపత్ యాదవ్, బుచ్చిరెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక ప్రగతే లక్ష్యం

- కొందుర్గులో 'ఇందిరమ్మ మహిళా శక్తి' క్యాంటీన్ ప్రారంభం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నాణ్యమైన ఆహారంతో పాటు మహిళలకు ఉపాధి మార్గాలు
- మండల కేంద్రంలో టిప్పర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం
- కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ

**కొందుర్గు,(జనంసాక్షి):** మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, ఆర్థికంగా ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందాలన్నదే ప్రభుత్వ ఆశయమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 'ఇందిరమ్మ మహిళా శక్తి' క్యాంటీన్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే క్రమంలో ప్రభుత్వం 'మహిళా శక్తి' పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ క్యాంటీన్ల ద్వారా సామాన్య ప్రజలకు, బాటసారులకు అతి తక్కువ ధరకే నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం మరియు భోజనం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, క్యాంటీన్లను విజయవంతంగా నిర్వహిస్తూ తమ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు.

**టిప్పర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవం:**
అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన టిప్పర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా రంగంలో పనిచేస్తున్న టిప్పర్ డ్రైవర్లు మరియు యజమానుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం అసోసియేషన్లు చురుగ్గా పనిచేయాలని, వారికి ఏ అవసరం వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, ఉపసర్పంచ్ చిప్ప చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు స్థానిక మహిళా సంఘాల సభ్యులు, నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ ఉత్సవాలలో భాగంగా భారీ ర్యాలీ

- ఉత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ
- తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**నవాబుపేట ఏప్రిల్ 13 (జనం సాక్షి)** :మండల పరిధిలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఉత్సవాలలో భాగంగా నేడు నిర్వహించే జయంతి ఉత్సవాలలో భాగంగా 13న జరిగిన భారీ ర్యాలీలో పాల్గొన్న హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేవెళ్ల ఎమ్మెల్యే ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న యాదయ్య వారు మాట్లాడుతూ మహనీయుల అభ్యున్నతికై అణగారిన వర్గాలకు మహా గొప్ప దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు .ఎందరో మహానుభావులు త్యాగం చేసిన దేశం మనదని అందులో మొదటగా బలహీన వర్గాలకు అభిజ్ఞతకై రిజర్వేషన్ తీసుకొచ్చిన గొప్ప సంస్కరవేత మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు .అదే విధంగా అంబేద్కర్ రచించిన రిజర్వేషన్లు మాల మాదిగలకు ఎంతో హక్కులను కల్పించడంలో ఆయన కృషి ఉందని తెలిపారు దేనితో పాటు అన్ని కులాలు సమాంతరంగా జీవించాలని దేశంలో ఎలాంటి కులాలకు గొడవలకు మత ఘర్షణలకు తావు లేకుండా జీవోలను తీసుకురావడం జరిగిందని తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన జీవోలను అనుసరిస్తూ అణగారిన జీవితాలను వెలుగు నింపిన గొప్ప దేవుడని అన్నారు అదేవిధంగా మొట్టమొదట బాబు జగ్జీవన్ రామ్ ఎస్సీ రిజర్వేషన్ తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారని అందులో భాగంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు ఈ కార్యక్రమంలో. మండల అధికారులు, తాసిల్దార్ బుచ్చయ్య ఎంపీడీవో అనురాధ నవాబుపేట్ స్థానిక సర్పంచి నరసింహారెడ్డి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి మండల సీనియర్ నాయకుడు చిట్టెపు మల్లారెడ్డి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు బలవంత్ రెడ్డి మాజీ సర్పంచ్ రావు గారి వెంకట్ రెడ్డి అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్ మండల కోశాధికారి నింగి జాన్ మండలం ప్రధాన కార్యదర్శి చంద్రం బేగారీ శ్యామ్ నక్క చంద్రశేఖర్ ఇంజనీరింగ్ వెంకటేశ్వరరావు దేవయ్య జామ చంద్రం గణపురం పద్మారావు శాంతి కుమార్ ఏసుదాస్ ఉపాధ్యాయుడు మాణిక్యం కాలే సురేందర్ కావలి అంజయ్య రామచంద్రయ్య నారే గూడా శేఖర్ రెడ్డి ఏబీఎన్ రాజు పోస్ట్ శీను సిఆర్పిఎఫ్ నర్సింలు దివిటీ ప్రభావతి కళాశాల విద్యార్థి అక్షయ మండల మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు వివిధ రకాల శాఖలలో ఉన్న నాయకులు అధికారులు ప్రజలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరం: ఏఎస్ఐ ఆనంద్ గౌడ్

## ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**బొంరాస్ పేట, ఏప్రిల్ 13 (జనం సాక్షి):** మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని ఏఎస్ఐ ఆనంద్ గౌడ్ అన్నారు.సోమవారం రాత్రి నాగిరెడ్డిపల్లి చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు.వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు.రోడ్డు భద్రత నియమాలు పాటించాలని రోడ్డుపై ముందు వెళ్లే వాహనాన్ని కుడి వైపు నుండి క్రాస్ చేయాలని ఎడమవైపు నుండి క్రాస్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదన్నారు.తనిఖీల్లో పోలీసు సిబ్బంది శ్రీనివాసులు, మల్లేశం తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అరైవ్ అలైవ్ కార్యక్రమం



**బొంరాస్ పేట, ఏప్రిల్ 13 (జనం సాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని 35 గ్రామపంచాయతీలలో రోడ్డు ప్రమాదంలో నివారణపై అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్కేపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎస్ఐ ఆనంద్ గౌడ్ హాజరై మాట్లాడారు.ముఖ్యంగా మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని,మత్తు పానీయాలు సేవించి, అతివేగంతో వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సజ్జన్ పల్లి గ్రామంలో డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

- అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు
- సజ్జన్ పల్లి గ్రామ వార్డు సభ్యులు కత్తుల కృష్ణ

**మొయినాబాద్ ఏప్రిల్ 13 (జనం సాక్షి) :**
బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం యువత పని చేయాలనీ సోమవారం నాడు పత్రిక విలేఖరి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు మాట్లాడుతూ రేపు అనగా 14వ తేదీన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సజ్జన్ పల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ మహోత్సవం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవేళ్ల నియోజవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే,కే. ఎస్ రత్నం,కాంగ్రెస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, కనకమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ అంతి రెడ్డి గారి శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతితులు రాజకీయ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొంటారని మీడియాకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా కార్యదర్శి పానగారి యాదగిరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు కమ్మదం నరసింహ,కోడి జుట్టు శ్రీనివాస్,పాల్గొన్నారు

# ఉప్పల్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆధునిక భవనం

## రూ.98 కోట్ల భారీ ప్రాజెక్ట్‌కు రంగం సిద్ధం

**ఉప్పల్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కార్యాలయానికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కొత్త భవనం నిర్మాణానికి ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. నగర అభివృద్ధి వేగవంతం చేయడం, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడం లక్ష్యంగా ఈ భారీ ప్రాజెక్టును చేపడుతున్నారు. సుమారు రూ.98 కోట్ల వ్యయంతో నిర్మించబడనున్న ఈ భవనం, ప్రాంతీయ పరిపాలనలో కీలక మైలురాయిగా నిలవనుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక నిర్మాణం జిం5 అంతస్తులతో రూపుదిద్దుకోనుండగా, మొత్తం సుమారు 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్నారు. భవన నిర్మాణంలో ఆధునిక శిల్పకళా ప్రమాణాలను అనుసరించడంతో పాటు, ప్రజలకు అనుకూలమైన విధంగా కార్యాలయ విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. అన్ని శాఖలను ఒకే ప్రాంగణంలో సమీకరించడం ద్వారా ప్రజలు తమ పనులను త్వరితగతిన పూర్తి చేసుకునే సౌలభ్యం కల్పించబడుతుంది.ఈ ప్రాజెక్టు కోసం సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో స్థలాన్ని ఎంపిక చేయగా, నిర్మాణ పనులు ప్రారంభానికి తుది దశ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే వారం రోజుల్లో ఈ భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా భారీ స్థాయిలో కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.కొత్త భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత మల్కాజిగిరి పరిధిలో పరిపాలనా సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి రానున్నాయి. ఆధునిక సాంకేతికతను వినియోగించి సేవల వేగం పెంచడంతో పాటు, పారదర్శకతను మరింత బలోపేతం చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజల ఫిర్యాదులు, వినతులను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రత్యేక కౌంటర్లు, డిజిటల్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.అదేవిధంగా, పార్కింగ్ సదుపాయాలు, సమావేశ మందిరాలు, ప్రజలకు ఎదురుచూపుల హాళ్లు, స్మార్ట్ కార్యాలయ వ్యవస్థలు వంటి అనేక సౌకర్యాలు ఈ భవనంలో ఉండనున్నాయి. భవనం నిర్మాణం ద్వారా ఉద్యోగులకు కూడా మెరుగైన పని వాతావరణం లభించి, సేవల నాణ్యత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రాంత ప్రజలు ఈ ప్రాజెక్టును హర్షిస్తూ, శంకుస్థాపన అనంతరం నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు అమలుతో ఉప్పల్, మల్కాజిగిరి ప్రాంతాల అభివృద్ధికి కొత్త ఊపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.



## మండలంలో పలు శుభ కార్యాలయాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆనంద్

మర్పల్లి ఏప్రిల్ 13 (జనంసాక్షి) వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని మల్లికార్జునగిరి, పట్లూర్, బిల్కల్ గ్రామాలలోని శుభకార్యాలకు హాజీరైన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మధుకర్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయక్ గౌడ్, అశోక్, పార్టీ యూత్ ప్రెసిడెంట్ మధుకర్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి స్కూల్‌లో ఘనంగా డా.బిఆర్.అంబేద్కర్ జయంతి

### అంబేద్కర్ వేధసధారణలో ఆకట్టుకున్న బాలుడు



చేవెళ్ల, ఏప్రిల్ 13 (జనంసాక్షి) సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య ప్రాధాన్యతను బలంగా చాటి చెప్పిన మహనీయుడు డా. బీఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని 14న సెలవు దినం సందర్భంగా ముందస్తుగా చేవెళ్ల మున్సిపల్ పరిధి పామెన వార్డు శివారులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఉపాధ్యాయులు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. చిన్నారులు విభిన్న వేషధారణలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహాన, డైరెక్టర్ శశిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## ఎంసెట్, నీట్ మోడల్ పరీక్షలు

- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- ఎస్ ఎఫ్ ఏ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కే అశోక్ రెడ్డి.



**ముషీరాబాద్, ఏప్రిల్ 13 (జనంసాక్షి):** ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్, నీట్‌కు సన్నద్ధమయ్యే పేద విద్యార్థుల కొరకు ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య పర్యవేక్షణలో ఎస్ ఎఫ్ ఏ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 28 వరకు మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలు జరగనున్నాయనీ, గ్రామీణ, పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హైదరాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శి కే అశోక్ రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలను నిర్వహిస్తున్నామని చెప్పారు. గత 18 ఏండ్ల నుంచి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా 300 కేంద్రాలలో ఈ మోడల్ పరీక్షలు ఆన్లైన్ తోపాటు ఆఫ్లైన్ లోనూ జరుగుతాయన్నారు. రాష్ట్రంలో అత్యంత నిష్ణాతులైన, అనుభవం ఉన్న ఫ్యాకల్టీ పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాలను రూపొందించి పరీక్షలను నిర్వహిస్తామని చెప్పారు. కార్పొరేట్ కాలేజీలు ఎంసెట్, నీట్, జేఈఈ కోచింగ్ పేరుతో ఏడాదికి లక్షల రూపాయలు దండుకుంటున్నాయని విమర్శించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు , 9030881429,9515166907 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్, ఉపాధ్యక్షులు కిరణ్, మమత హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్, ఉపాధ్యక్షులు రజనీకాంత్, నాగేందర్, ప్రవీణ్, ఆంజనేయులు, కార్తీక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి

**మద్యం సేవించి వాహనాలు నడపరాదు : ఎస్ఐ అబ్దుల్ రావుఫ్**



**మర్పల్లి ఏప్రిల్ 13 (జనంసాక్షి)** మండలంలోని కోటమర్పల్లి, దామస్తాపూర్ పంచాయతీలలో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో భాగంగా జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు కార్యక్రమాలను ఏర్పాటు చేసి రహదారి భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహన నడిపి వ్యక్తి కి ప్రమాదం జరగవచ్చు అదేవిధంగా ఎదురుగా వస్తున్న వాహనాలకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయాలని, వేగ పరిమితులను మించకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, అలాంటి అలవాట్లను వెంటనే మానుకోవాలని తెలిపారు.

చిన్నారులు, వృద్ధులు, వికలాంగుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు నడిపే వారు నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. ప్రమాదం సంభవించిన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీస్ లేదా అంబులెన్స్ సేవలకు సమాచారం అందించాలని, అత్యవసర నంబర్లు 100, 112 ను వినియోగించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని ఎస్ఐ అబ్దుల్ రావుఫ్ స్పష్టం చేశారు. గ్రామస్థులందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ సర్పంచ్లు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు నాయకులు, పోలీసు సిబ్బంది ,గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణే ప్రజాస్వామ్యానికి భవిష్యత్

- కార్మికవర్గం ప్రతి ఘటించాలి, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్




**ముషీరాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి):** రాజ్యాంగ పరిరక్షణే ప్రజాస్వామ్యానికి భవిష్యత్ అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఈ మేరకు సోమవారం రాజ్యాంగ పరిరక్షణ – సవాళ్ళు అనే అంశంపై సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో రాష్ట్ర సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ మన దేశంలోనే ఉన్నదనీ, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషి లాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషమన్నారు. కులం, మతం, ప్రాంతం, లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని, కార్మికవర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికడ్డంగా, ముళ్ళ కంచెలావున్నాయన్నారు. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు కార్మికవర్గంలో సున్నితమైన అంశాలను ముందుకు తెచ్చి కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయన్నారు. సమాజంలో అన్నిరకాల దోపిడీ, అణచివేత, వివక్ష లకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలని చెప్పారు. సామాజిక అణచివేత, వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామికవర్గ ఐక్యత కోసం కృషి చేస్తుందని చెప్పారు.

వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని, దేశభక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతుందన్నారు. ఇప్పుడు ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పాలన చేస్తున్న బిజెపి భారత రాజ్యాంగంపై దాడి చేస్తుందన్నారు. ఈ ప్రమాదాలను కార్మికవర్గం ప్రతి ఘటించాలి, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీలు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చి కార్మిక హక్కులను హరించనున్నదనీ, యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, సంఘటిత శక్తి, బేరసారాల హక్కులపై దాడి చేస్తూ కార్పొరేట్ల లాభాలకు కార్మికవర్గాన్ని బలి చేస్తున్నదని, ఒకవైపు నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, మరోవైపు మనువాద మతోన్మాద విధానాలను ఏకకాలంలో అమలు చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు జె. వెంకటేష్, కూరపాటి రమేష్, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ. సునీత, సిఐటియు హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు దశరథ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్రివ్-అలీవ్ ప్రోగ్రాం నిర్వహించిన ఎస్సై విజయ్

**జిల్లేడు చౌదరి గూడా (జనంసాక్షి)** మండల్ పోలీస్ అధికారులు అర్రివ్ అలివ్ ప్రోగ్రాం నిర్వహించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళి కలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎస్సై తెలపడం తెలిపారు చౌదరిగుడా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎస్సై విజయ్ ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది సర్పంచులకు స్థానికులకు ఈ ప్రోగ్రామ్ ద్వారా తెలుపడం జరిగింది.




## యాచారం కందుకూర్ రూట్‌లో సమయానికి బస్సులు లేక ప్రయాణికుల అవస్థలు



యాచారం, ఏప్రిల్ 13 (జనం సాక్షి ): ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ ముఖ్య లక్ష్యమని చెబుతున్న అది మాత్రం ప్రయాణికులను చేరవేసే విషయంలో ఎక్కడ కనిపించడం లేదని పలువురు ప్రయాణికులు తమ ఆవేదన వెలిబుచ్చారు. సోమవారం యాచారం నుంచి కందుకూరు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం ఇబ్బందులు పడ్డారు. యాచారం నుంచి కందుకూరు వెళ్లే ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల రాకపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిన్న వచ్చిన బస్సు ఇవాళ వస్తుందో రాదో తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు. బస్సులు సమయానికి రాకపోవడంతో పాటు, వారంలో కొన్ని రోజులు అసలు రావడం లేదని వారు వాపోతున్నారు. దీనివల్ల ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, అక్కడ భద్రత లేకపోవడంతో పాటు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆవేదన చెందారు. ప్రయాణానికి ఆర్టీసీ అత్యంత ప్రాధాన్యత నిస్తోందని చెబుతున్న ఇందుకు ఆర్టీసీ భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. బస్సులు లేకపోవడంతో ప్రయాణికుల సమస్య తీరడం లేదన్నారు. ప్రయాణికుల సమస్యలు వాస్తవ పరిస్థితుల్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారి స్పందన కరువైంది. అధికారులు ఇకనైనా స్పందించి క్రమం తప్పకుండా వేళకు బస్సుల నడపాలని కోరారు.

## కనుల పండుగగా బద్వేశ్వరుని రథోత్సవం

తాండూరు ఎప్రిల్ 13(జనంసాక్షి) పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భావిగి భద్రేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ప్రత్యేక కార్యక్రమం రథోత్సవం సందర్భంగా ప్రజలు తాండూరు మారుమూల ప్రాంతాల నుండి కాకుండా కర్ణాటక ప్రాంతం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. శనివారం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన 55 అడుగుల రథానికి కలశపూజ నిర్వహించారు. ఆదివారం రాత్రి బ్రహ్మోత్సవాలలో రెండవ ప్రధాన ఘట్టం లంక దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్ పర్సన్ సుజాత, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్, బీసీ సంఘ నాయకులు శుభప్రద పటేల్, ఫెస్టివల్ కమిటీ అధ్యక్షులు మేడి మహేష్, బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పట్టణ కౌన్సిలర్లు, పుర ప్రముఖులు, వీరశైవ సమాజ సంఘ ప్రతినిధులు, ఫెస్టివల్ కమిటీ సభ్యులు గంగా శ్రావణ్ కుమార్, గాజుల విజయ్ కుమార్, లింగమంతుల శంకర్, శెట్టి చంద్రకాంత్, మాద్రికి చంద్రకాంత్, కోర్వార్ అంజలి, అగ్గనూరు సంకేత్.ఆలయ ఈవో శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.